# ముందుమాట

భారత రాజ్యాంగంలోని 151 వ అధికరణాన్ని అనుసరించి గవర్నర్‌కు సమర్పించే నిమిత్తం ఈ నివేదికను తయారు చేయడమైనది.

2011 మార్చి 31 తో ముగిసిన సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పద్దులను (ఫైనాన్స్ అకౌంట్స్), వినియోగ పద్దులను (అప్రోప్రియేషన్ అకౌంట్స్) ఆడిట్‌లో పరిశీలించగా వెల్లడైన విషయాలను ఈ నివేదికలోని 1, 2 అధ్యాయాలలో పొందుపరచడమైనది. ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆర్థిక నియమాలను, పద్ధతులను, నిర్దేశాలను పాటించడంపై స్థూల పరిశీలనలను ప్రస్తుత పరిస్థితిని అధ్యాయం - 3 - 'ఆర్థిక విషయాల నివేదన' లో తెలియజేయడమైనది.

వివిధ శాఖలకు సంబంధించిన పనితీరు, లావాదేవీల తనిఖీల్లో వెల్లడైన అంశాలు, చట్టబద్ధమైన సంస్థలు (స్టాట్యూటరీ కార్పొరేషన్లు), బోర్డులు, ప్రభుత్వ కంపెనీల తనిఖీల్లోని పరిశీలనలు, రెవెన్యూ వసూళ్ల మీద పరిశీలనలు గల నివేదికలను విడిగా సమర్పించడం జరుగుతుంది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.